

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 6 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19




# అభివృద్ధి బాధ్యత నాదే

తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా అందించాం

20వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే

మార్చి 31 లోగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఔటర్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభిస్తాం

22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నాం

పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ

20వేల కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి రోడ్లు తాగునీరు, పాఠశాలల అభివృద్ధి

18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు

రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రైసింగ్ సమ్మిట్ 2047 నిర్వహిస్తున్నాం

ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేశాం

హైదరాబాదులో ఉన్న సౌకర్యాలు ,అభివృద్ధి, అవకాశాలు వరంగల్ కు అందించేందుకు కట్టుబడి ఉన్నాం

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

నర్సంపేటలో 532.24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 5 , మేజర్ న్యూస్: పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని నర్సంపేట లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిల తో కలిసి చేరుకోగా, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,దనసరి అనసూయ (సీతక్క), నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు మిగతా 2లో..



సర్పంచ్ అభ్యర్థి బోడ ఉమా రాంజినాయక్

## హామీలు అదుర్స్

అబ్బాయిపాలెం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

బాండ్ పేపర్‌పై 14 హామీలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ స్వతంత్ర అభ్యర్థి తమ హామీలతో ఆకట్టుకుంటున్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో మిగతా 3లో..

## గ్రానైట్ క్వారీల స్వార్థం... అడవిలోకి విషం

క్వారీ నుండి అడవిలోకి చేరుతున్న రసాయన వ్యర్థాలు

మృత్యువాత పడుతున్న జీవరాశులు

స్థానికుల ఆగ్రహం..

పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

2 లో



## మహిళల రక్షణ, సౌకర్యాలపై లోక్ సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశ పెట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2 లో



## ఏసీబీ కి చిక్కిన అడిషనల్ కలెక్టర్ మరో ఇద్దరు ఉద్యోగులు

8 లో



## సీఎం రేవంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు




హనుమకొండ టౌన్, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలు , పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## మహిళల రక్షణ, సౌకర్యాలపై లోక్ సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశ పెట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్సభలో రెండు కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్రూములు, తగిన ఆరోగ్య వసతులు కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని మొదటి బిల్లులో డాక్టర్ కడియం కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఇక రెండో ప్రైవేట్ బిల్లులో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితిలో ఉన్న స్త్రీలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం, ఆధార వేతనాలు, గృహ భద్రత, సామాజిక సంక్షేమ చర్యలు తక్షణం అందేలా ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ రెండు బిల్లులను లోక్సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా, మహిళా సాధికారత దిశగా ఇది మరొక ముఖ్యమైన అడుగుగా నిలిచినట్లు ఎంపీ తెలిపారు.

## గ్రానైట్ క్వారీల స్వార్థం... అడవిలోకి విషం



ఇనుగుర్తి, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య):లీజులు పొందడమేగాక ఇష్టానుసారంగా నిబంధనలు అతిక్రమించి ఏకంగా అడవిలోకే గ్రానైట్ క్వారీ వారు భారీగా రసాయన వ్యర్థాలను వదులుతున్నారు. ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో గల ఓ గ్రానైట్ క్వారీలో పెద్ద పెద్ద రాళ్లను పగలగొట్టడానికి వాడిన పేలుడు రసాయనాలు మరియు వాటి వ్యర్థాలు నీటితో కలిసి నేరుగా వచ్చి అడవిలో చేరుతున్నాయి. దీంతో నీరంతా అక్కడే చేరి రంగు మారి దుర్గంధాన్ని వెదజల్లుతోంది.అటువైపుగా అడవిలోకి మేతకు వచ్చిన పశువులు ఈ నీటిని త్రాగి మృత్యువాత పడుతున్నాయి. అంతేగాక వర్షాలు కురవడంతో ఈ రసాయన వ్యర్థాలు వర్షపు నీటితో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు మరియు పంట పొలాలకు చేరుతున్నాయి.వ్యర్థాలు నీటిలో పేరుకుపోయి దాన్ని ఉపయోగించిన జీవరాశులు, మానవాళి అనారోగ్య బారిన పడుతున్నారు. పంట పొలాల్లోకి ఈ రసాయన వ్యర్థాలు చేరడంతో పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.ఈ కాలుష్య ప్రభావంతో అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మురుగు నీటితో భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయి.ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

# అభివృద్ధి బాధ్యత నాదే

### మీరు అండగా ఉంటే ఢిల్లీనైనా ఢీకొడతాం
### మంచి వాళ్ళనే సర్పంచులుగా ఎన్నుకోండి

మొదటి పేజీ తరువాయి..

సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నర్సంపేటలో రూ. 532.24 కోట్ల పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.



అందులోరూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎం రోడ్డు 2ఎల్ పీఎస్ 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ.130 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఎం రోడ్డు 2ఎల్ +పీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో రూ.20 వేల కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి రోడ్డు తాగునీరు, పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రొఫెసర్ జయశంకర్ను స్ఫూర్తిగా తీసుకుని పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సౌర విద్యుత్ , పెట్రోల్ బంక్ లు, ఆర్ టి సి బస్సుల నిర్వహణ బాధ్యతను మహిళ సంఘాలకు అప్పగించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీ కోడ్ ముగిసిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు అందేలా స్వయంగా తానే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ చీరలు గ్రామాల్లో మహిళలకు చేర్చే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించారు.వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారని గుర్తు చేస్తూ పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం లో నర్సంపేట నియోజకవర్గంలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీతో పాటు ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేశామని పేర్కొన్నారు.





హైదరాబాద్లో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి అవకాశాలు వరంగల్కూ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మార్చి 31 లోగా వరంగల్ మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే వరంగల్లో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు కూడా చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మాంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీ మేరకు పేదవారి కోసం ముఖ్యమంత్రి గడిచిన 2 సం.లలో ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని అన్నారు. అభివృద్ధి లో రాష్ట్రాలతో కాకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నామని తెలిపారు. అప్పుల కుంపటిలో ఉన్న రాష్ట్రం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని



పేర్కొన్నారు. పేదవారి ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో పేదవారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1000 కోట్ల నిధులు కేటాయించిన నర్సంపేట పై వరాల జల్లు కురిపించడం పై ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గానికి నాణ్యమైన విద్యను వైద్యాన్ని అందించడానికి రూ.200 కోట్ల వ్యయం తో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, తో పాటు రూ.154 కోట్ల తో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయడం జరిగిందని కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి అనేక రకాల అటు పాట్లను ఎదుర్కొని ఈ స్థాయి కి చేరుకున్నారని, ఇందిరమ్మ రాజ్య స్థాపనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మరో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రి అధికారం లో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బహిరంగ సభ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య మంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి లు హైదరాబాద్ కు హెలికాప్టర్ లో బయలు దేరి వెళ్ళేందుకు సాయంత్రం 5:25 లకు హెలిప్యాడ్ కు చేరుకోగా మంత్రులు ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు.



# నామినేషన్ల స్వీకరణ పక్కాగా జరగాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

చెన్నారావుపేట డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి చెన్నారావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు.



కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ తోనే గ్రామ అభివృద్ధి



### గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు
### పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని
### బి.ఆర్.ఎస్ నేత సతీష్ రెడ్డి విజ్ఞప్తి

గోవిందరావుపేట, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణలోని పల్లెల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత రెడ్కో మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండలం మొట్లగూడెం, టప్పామంచ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం మాజీ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, గోవిందరావుపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వాసం శివాజీ ప్రోత్సాహంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారిని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి సతీష్ రెడ్డి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా సతీష్ రెడ్డి తెలిపారు. కాగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మీరు బిఆర్ఎస్ పార్టీలో చేరారని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ అభ్యర్థి పులుసు లావణ్య, సాంబరావు, ఈ కాంతమ్మ, పులుసు సుగుణ, మమత, బి సమ్మక్క, పి నాగమణి, పి లక్ష్మి, మంతెన దుర్గ, మంతెనలక్ష్మి, పి నాగరాజు, బి రాకేష్, పి ప్రసాద్, ఎం రామారావు, వీరస్వామి సీనియర్ నాయకులు మురళి, పి అశోక్, వి జీవన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోయిల మహేష్, అంబంటి వినయ్, పృథ్వి రాజ్ మండల సోషల్ మీడియా కన్వీనర్, మండల నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలను దోచుకుంటున్న మినీ ఫైనాన్స్ బ్యాంకులు

## 50 వేలకి 3 నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్న బ్రోకర్లు

మంగపేట, డిశంబర్ 5, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో మినీ ఫైనాన్స్ బ్యాంకుల దందా జోరుగా సాగుతుంది. ప్రజల అవసరాలే ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకి లోన్లు ఇస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. వివిధ మినీ ఫైనాన్స్ బ్యాంకులు లోన్లు ఇస్తుండటంతో కొంత మంది బ్రోకర్లు 50వేల లోన్ కి 3 నుండి 5 వేల వరకు డబ్బులు వసూలు చేసి లోన్లు ఇప్పిస్తామంటూ తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 50 వేల రూపాయలు మినీ ఫైనాన్స్ లో లోన్ తీసుకుంటే, ఇన్సూరెన్స్, సర్వీస్ చార్జెస్ అంటూ సుమారు 5 వేల వరకు కటింగ్ చేయగా ఇక మధ్యలో ఉన్న బ్రోకర్లు మరో 5 వేల వరకు తీసుకోవడంతో 10 వేల వరకు స్వాహా అవుతున్నాయని బాధితులు నెత్తినోరుకొట్టుకుంటున్నారు. మినీ ఫైనాన్స్ దందా పల్లె ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న అడిగే వారు లేకపోవడంతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అమాయక ప్రజలకు డబ్బులు ఆశ చూపి వడ్డీలకి, వడ్డీలు వసూలు చేయడంతో మరింత ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వాలు, మహిళలకు, వెనుకబడిన కులాలకు అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అర్హులకు అందకపోవడంతో ఇదే ఆసరాగా తీసుకుంటున్న మినీ ఫైనాన్స్ బ్యాంకులు దందా సాగిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

### సిబిల్ స్కోర్ కి దెబ్బ

ప్రస్తుతం మినీ ఫైనాన్స్ బ్యాంకు లోన్లు పాన్ కార్డు, ఆధార్ కార్డు ఆధారంగా ఇస్తుండటంతో బాధితులు లోన్ తీసుకొని డబ్బులు తిరిగి ఈఎంఐ పద్ధతిలో ఆ మినీ ఫైనాన్స్ బ్యాంకు నిబంధనలు ప్రకారం ఈఎంఐ పద్ధతిలో చెల్లించాలి,



ఏ ఒక్కటి చెల్లించకపోయినా, సిబిల్ స్కోర్ తగ్గిపోయి ఎస్ సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా అందించే, లోన్స్ తీసుకునే సమయంలో ఇబ్బంది అవ్వడమే కాకుండా, విద్యార్థుల పై చదువులకై ఇచ్చే, విద్యాలక్ష్మి లాంటి లోన్స్ కూడా రాకుండా పోతాయని పలువురు అంటున్నారు.

### ప్రజలకు అవగాహన కల్పించాలి

మినీ ఫైనాన్స్ బ్యాంకుల ద్వారా లోన్స్ తీసుకోవడం వల్ల కలుగు నష్టాలను అధికారులు ప్రజలకు అవగాహనా కల్పించాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా ఫైనాన్స్ ల ద్వారా లోన్స్ ఇప్పిస్తామని అమాయక ప్రజల వద్ద వేలకు, వేల రూపాయలు తీసుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు.

## ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



తొర్రూర్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య):స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తొర్రూరు మండల తహసీల్దార్ గడీల శ్రీనివాస్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారంగ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగ్ ఆఫీసర్ల ఆర్వో తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ ఆఫీసర్లు ఆర్వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా , తహశీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ.పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఆర్వోలు ప్రత్యేక కృషి చేయాలని ఆదేశించారు.ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి లోపాలకు తావు ఇవ్వరాదని స్పష్టం చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్లు ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి బోడ ఉమా రాంజీనాయక్ హామీలు అదుర్స్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ స్వతంత్ర అభ్యర్థి తమ హామీలతో ఆకట్టుకుం టున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో



స్వతంత్ర అభ్యర్థిగా బరి లో దిగిన యువ నాయకురాలు బోడ ఉమా రాంజీనాయక్ ఉన్నారు. తనదైన శైలిలో ప్రజల్ని ఆకట్టుకుంటున్నారు. రూ.50 బాండ్ పేపర్ 14 హామీలు రాసి తప్పకుండా ఈ హామీలు నెరవేరుస్తానని.ఈ బాండ్ పేపర్ను చేత పట్టుకొని ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తూ ఒక్క అవకాశం ఇస్తే...మీ రుణం తీర్చుకుంటా, ఎప్పుడూ మీ సేవకురాలిగా అందుబాటులో ఉంటా అని భావోద్వేగంగా మాట్లాడుతు న్నారు. బోడ ఉమా రాంజీనాయక్ ప్రకటించిన 14 గ్యారంటీలు ఇవే... సర్పంచ్గా ఎన్నికైన తొలి రోజు నుంచి 5 ఏళ్ల పాటు గ్రామం లోని అన్ని ఇళ్ల పన్ను,నల్లా బిల్లులు తానే చెల్లిస్తానని, గ్రామంలో పెళ్లయ్యే ప్రతి ఆడపిల్లకు చీరె-సారీ బహుమతిగా ఇస్తానని,గ్రామంలోఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు ఆ కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేస్తానని,గ్రామంలో మంచి నీటి కొరత తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని,యువత-యువతుల కోసం ప్రత్యేకంగా లైబ్రరీ సదుపాయం కల్పిస్తాను.బోడ తండా నుంచి మెయిన్ రోడ్ వరకు పూర్తి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాను.ప్రతి సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు రూ.5,116 బహుమతులు ఇస్తాను.రెండు తండాల్లో సేవాలాల్ మహారాజ్ విగ్రహాలు ప్రతిష్టిస్తాను.పంచాయతీకి ఉచిత ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేస్తాను.గ్రామంలో ఆడశిశువు పుడితే ఆఖ (బేబీ వెల్కమ్) కిట్ అందజేస్తానని,మారమ్మ దేవాలయ కట్టిస్తానని.ఎస్సీ కాలనీలో సవర్ లచమ్మ పండుగ కోసం రూ.1,00,000,అగస్తేశ్వర దేవాలయ అభివృద్ధికి నా వంతు సాయం అందజేస్తానన్నారుఅన్ని హామీలు అమలు కాకపోతే...నన్ను సర్పంచ్ పదవి నుంచి తొలగించే హక్కు ప్రజలకు ఇస్తున్నాను.ఈ బాండ్ పేపర్ను చూసిన గ్రామస్తులు ఆశ్చర్యపోతూ... ఇంతవరకూ ఎవరూ ఇలా బాండ్ పేపర్ హామీ ఇచ్చి,తప్పితే పదవి వదులుకుంటానని చెప్పలేదు అంటూ ఉమా రాంజీనాయక్కు మద్దతు పెరుగుతోంది.యువత, మహిళలు పెద్ద ఎత్తున ఆమె వెన్నంటే నిలుస్తున్నారు. నా గెలుపు గ్రామ అభివృద్ధికి మొదటి అడుగు... నన్ను ఆశీర్వదించండి అని ఉమా రాంజీనాయక్ పిలుపునిచ్చారు.

## ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 5 (మేజర్ న్యూస్): మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరు నాగారం, గోవిందరావు పేట మండలాలలో డిసెంబర్ 7న, రెండవ విడత ఎన్నికలు జరిగే మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాలలో డిసెంబర్ 12న, మూడవ విడత ఎన్నికలు జరిగే వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాలలో డిసెంబర్ 15న సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



వరంగల్, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ వి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 5 (మేజర్ న్యూస్): సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ మొదట, రెండో విడత నామినేషన్ల స్వీకరణ దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ రోజుతో ముగియ



నుండగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సుల అంశాల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మొదటి దశ పోలింగ్ కు కావల్సిన బ్యాలెట్ పత్రాలను సంబంధిత ఎంపిడిఓలకు అందజేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిపుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, సర్వీస్ ఓటర్లు, టి పోల్ లో ఎప్పటికపుడు నమోదు చేయడం జరుగుతుందని తదితర అంశాల పై సన్నద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు. ప్రతి మండల ఏంపిడిఓ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన సరిచూసుకోవాలి

**ప్రత్యేక అధికారులు ఎన్నికల విధులను గమనిస్తూ ఉండాలి**

**ప్రణాళిక ప్రకారం ఎన్నికల నిబంధనలను అమలు చేయాలి**

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పక్క పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులతో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అన్ని చర్యలు తీసుకొని ముందుకు సాగడం జరుగుతుందని ప్రతి ఒక్కరి విధులను వారికి తెలిసే విధంగా పలు శిక్షణ తరగతులు మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించడం జరిగిందని, ప్రతిదీ పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.జిల్లా సీనియర్ అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారి వారి మండలాలలో ఎన్నికల విధులు నిర్వహించే రూట్ మ్యాప్ ప్రకారం అన్ని సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్, ర్యాంప్, తదితర సౌకర్యాలను ముందే సరి చూసుకోవాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రవాణా పోస్టల్ బ్యాలెట్, తదితర ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం పక్కాగా నిర్వహించాలని తెలిపారు. పోలీస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల వారందరూ ప్రోటోకాల్ ప్రకారం సమన్వయంతో కలిసి ఎన్నికల విజయవంతనికి కృషి చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్ ట్రైనింగ్స్, తదితర సిబ్బందికి మిగిలిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్ట్ టూ జనంలోకి

## సర్పంచ్ బరిలో జర్నలిస్ట్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి

## అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

**దంతాలపల్లి,డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)....** గత కొన్ని సంవత్సరాలుగా కలం పట్టి ప్రజా సమస్యలపై పోరాడిన జర్నలిస్ట్ ప్రజల సమస్యలను తీర్చేటందుకు ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొంటున్నాడు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలం పట్టి ప్రజల మధ్యన తిరిగిన వ్యక్తి మొదటి సారిగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి జనంలోకి వస్తున్నాడు.గత కొన్ని సంవత్సరాలుగా నుండి జర్నలిస్టుగా హైదరాబాదులో హెచ్ఎం టిటీవీలో విధులు కొనసాగిస్తున్నాడు .ఈసారి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ జనరల్ రావడంతో తానే సర్పంచ్ బరిలో నిలబడుతున్నాడు. తన సొంత ఊరునుఅభివృద్ధి చేయాలని,వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడానికి సిద్ధమయ్యాడు.మార్పును కోరుకుంటున్న ప్రజలు,యువత జర్నలిస్ట్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడే తీరు ఆయన ప్రణాళికలు నిజాయితీగా అనిపిస్తున్నాయని అంటున్నారు.







### గతంలో గ్రామానికి చేసిన సేవలు

గ్రామంలో ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించి హైదరాబాద్ పట్టణం నుండి డాక్టర్లను, మందులను తీసుకొని వచ్చి 2024 ఫిబ్రవరి 17న ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా మందులను పంపిణీ చేశాడు.ఇప్పటికీ ఆ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోంది. అలాగే గ్రామం లో పశువులకు వైద్యం అందించడానికి సరియైన వసతులు లేకపోవడంతో యానిమల్ ట్రావిస్ ను రు.20 ఖర్చుతో తన సొంత డబ్బులతో కొని గ్రామంలో ఏర్పాటు చేశాడు. గ్రామంలో పీరిల షెడ్డుకు భూదానం చేశాడు. గ్రామంలో ఎవరికి ఏదైనా సమస్య వస్తే తనకు సమాచారం అందించిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కొరకు పాటుపడ్డాడు.

### రాబోవు రోజుల్లో చేసే పనుల ప్రణాళిక (మేనిపేస్టో)

గ్రామంలో చాలా సంవత్సరాల క్రితం బొడ్రాయిని ఏర్పాటు చేశారని దాని పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తానని, గ్రామస్తులందరూ శుద్ధితో మంచినీరు తాగడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలా వ్యవస్థలో ఉన్న నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అంగన్వాడి, మహిళా సంఘం,గ్రంథాలయం కొరకు భూమిని విరా ళంగా ఇచ్చి నూతన భవన నిర్మాణ కొరకు పాటుపడ తానని, ఎస్సీ కాలనీకి సంబంధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనులన్నీ చేసి మార్పును చూపిస్తానని మేనిపేస్టోతో ముందుకు వస్తున్నాడు. గ్రామంలో మార్పు అభివృద్ధిని ఆశిస్తున్న ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. గ్రామంలోనే పుట్టి పెరిగాడు జర్నలిస్టుగా సామాజిక కార్యకర్తగా గ్రామానికి సేవలు అందించాడు.

పారదర్శక పాలన ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి అనే ప్రధాన నినాదాలతో ముందుకెళ్తున్నాడు.



### అభివృద్ధి చేస్తా ....ఆశీర్వదించండి

జర్నలిస్ట్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అధికార కాం గ్రెస్ పార్టీ,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నానని,గ్రామంలో ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రాబోవు రోజుల్లో అంతర్గత సీసీ రోడ్లు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన ఇంటికి తీసుకువచ్చి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రజల,నాయకుల, అధికారుల నాడి తెలిసిన వాడిని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసి గ్రామాభివృద్ధికి పాటుపడతానని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, నాయకులను ,కార్యకర్తలను కోరారు.

# విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలి

## విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ,సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్: విద్యార్థులు కలలు కనాలి, వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షించారు. ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు.మానవ జీవితం లో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుం దని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్ పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని, దీనికి అనుగుణంగా డిసెంబరు 5, 6 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను , సైంటిఫిక్ యాటిట్యూడ్ ను



పెంపొందించడానికి, భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోవతపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాభివృద్దే లక్ష్యం...

## బిఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి

## శ్రీలతా లక్ష్మి నరసింహారావు



ఏటూరునాగారం, డిసెంబర్ 5 మేజర్ సూర్య న్యూస్: గ్రామాభివృద్దే లక్ష్యంగా గ్రామ పంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి దిగినట్లు కాకులమర్రి శ్రీలతా లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 1, 2, 10 వార్డుల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారన్నారని,గెలుపు దిశగా వెళ్తున్నామని,



గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు,అవినీతి లేని గ్రామ పంచాయతీ కార్యాలయంగా మార్చడం కోసం ప్రయత్నాలు చేస్తామన్నారు. అంతేగాక అనేక సమస్యలు ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, మహిళలకు మరింత ఆర్థిక వనరులను కల్పించడం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.



# ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ టౌన్, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు.



## 5ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫర్మర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: జనగామ టౌన్ 2 సెక్షన్ పరిధిలో గల కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. గతంలో కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో ఒకటే 5ఖఅ ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఉండగా సుమారు 80 లక్షల రూపాయలు వ్యయంతో లోడ్ షేరింగ్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించటం కోసం అదనపు పవన్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంట్ సంపత్ రెడ్డి , ఆపరేషన్ డిఇ లక్ష్మీ నారాయణ రెడ్డి , డి ఈ టెక్నికల్ గణేష్ , ఏడిఈ వేణుగోపాల్ , ఏడిఈ టిఆర్ఇ శ్రీధర్ , టౌన్ వన్ ఏఈ సౌమ్య, చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టాలి

### పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం, డిసెంబర్ 5, మేజర్ సూర్య న్యూస్:ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపర్చిన గుడ్ల శ్రీలత దేవేందర్ ను సర్పంచ్గా గెలిపించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని ఓడవాడ నుంచి బస్టాండ్ వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసిందన్నారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలతను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సెంట్రల్ లైటింగ్, బస్టాండ్, పలు ఆలయాలు, మజీద్లకు అభివృద్ధి నిధులు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న,దేవేందర్,ఎల్లయ్య, లాలయ్య, సులేమాన్, తదితరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా

# ప్రభుత్వం పనిచేస్తుంది



### వచ్చే ఎన్నికల నాటికి ప్రతి డివిజన్ అభివృద్ధి

### ఒక్క చుక్క నీరు నిలవకుండా ప్రత్యేక కార్యచరణ

### 1000 కోట్లతో మొదటి దశ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు త్వరలో శంకుస్థాపన

### రూ.4.26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని 54, 6 వ డివిజన్ లలో రూ.4.26 కోట్లతో మంచి నీటీ పైప్ లైన్,సీసీ డ్రైన్,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఒకే రోజు సుమారుగా 4 కోట్ల పై చిలుకు నిధులతో ఆయా డివిజన్ లలో పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. డివిజన్ లో పలు కాలనీలో నేరుగా పర్యటిస్తూ పలు సమస్యలు నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. 54,6వ డివిజన్ లలో సొంత డివిజన్లు అని రెండు డివిజన్ లలో



ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను చేస్తున్నామని తెలిపారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే రూ 1000 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించనున్నారని తెలిపారు. ఆనాడు పీసీసీ హోదాలో హనుమకొండ నగరానికి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో అన్నింటినీ నెరవేర్చే దిశగా పనులు చేపట్టారని అన్నారు. పోచమ్మకుంట శ్మశాన వాటిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టితో కిరాయి ఇండ్లలో ఉన్న కుటుంబాలకు మరణం భారం కాకూడదని ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు .కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు , అధికారులు పాల్గొన్నారు.



## అద్భుతమైన శక్తికి సృజనాత్మకతకు దృఢ సంకల్పానికి ప్రతీక దివ్యాంగులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: శారీరకంగా వికలాంగులైనా మానసికంగా సామర్థ్యపరంగా సకలాంగుల తో సమానమే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధి గా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సృజనాత్మకత, సంకల్పంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ ప్రత్యేకతను చాటుతున్నారన్నారు. జిల్లా లో ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో రేడియాలజీ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని.. అందులో అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సదరం సర్టిఫికెట్లు ఆపిల్ సిస్టం ను కూడా యు డి ఐ డి లో పొందుపరిచారని తెలిపారు. మహిళా దివ్యాంగుల సంఘాలు కూడా ఏర్పాటు అయ్యాయని అందులో సభ్యులు గా నమోదు కావాలన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం అన్ని విధాలుగా తోడుగా ఉంటుందన్నారు.మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రోత్సాహం, సర్టిఫికేట్ అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి డి డబ్ల్యు ఓ కోదండరాములు, దివ్యాంగుల జిల్లా కమిటీ సభ్యులు పాముకుట్ల చందు, పంతులు ప్రభాకర్, మేకల సమ్మయ్య, బోట్ల సుమతి, మట్టి కిషన్, తాళ్లపల్లి కుమార్, రావుల సత్యనారాయణ మరియు దివ్యాంగుల సంక్షేమ సంఘ నాయకులు, దామెర రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి సయ్యద్ మున్నావర్, సి డి పి వో సత్యవతి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో ఊరట్టం గ్రామపంచాయతీ

### 24 కోట్లు 24 నెలలోమంజూరు... మంత్రి సీతక్క ఘనతే

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చేర్ప రవీందర్



తాడ్వాయి డిసెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఊరటం గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో ఉంది అని 24 నెలల్లో 24 కోట్లు విడు దల చేసిన ఘనత మంత్రి సీతక్కకి దక్కుతుందని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్ అన్నారు.ఇరవై నాలుగు నెలలలో 24 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన మంత్రి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదములు తెల్పిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చి రెండు సంవత్సరం లు పూర్తి అవుతున్న సందర్భంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు ఊరట్టం గ్రామపంచాయతీ లో వివిధ రకాలుగా అభివృద్ధి సంక్షేమ పథకం ల ద్వారా పేద ప్రజల కోసం నిధులు మంత్రి సీతక్క మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది అని ఊరట్టం గ్రామపంచాయతీ అంటే ప్రత్యేక అభిమానం కాబట్టి జిల్లాలో ఎక్కడ లేని విదంగా మా గ్రామపంచాయతీ కి ఎక్కువ నిధులు మంజూరు చేసింది అని ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల విధులు చాలా కీలకం



### స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరగాలి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్: ఓటరు లిస్ట్ లో ఉన్న వారు మాత్రమే ఓటు వేసేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మొదటి విడత పోలింగ్ ఏర్పాట్ల లో భాగం గాస్టేజ్ 2 ఆర్వో లకు శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ మీద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ఓటు రాకుండా ఓటరు వచ్చినప్పుడు వారి ఓటర్ గుర్తింపు కార్డు ను నిషితం గా పరిశీలించి ఓటరు జాబితా తో సరి పోల్చుకున్నాకనే తదుపరి ప్రక్రియ కి అనుమతించాలన్నారు.ఎజెంట్ల ఆమోదం పొందిన తర్వాత నే ఓటింగ్ ప్రక్రియని కొనసాగించాలన్నారు.ఎన్నికల విధిలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను పంపించాలాన్నారు.పోలింగ్ కి రెండు రోజుల ముందే పోస్టల్ బ్యాలట్ ను వినియోగించడానికి అవకాశం కల్పించామాన్నారు .సం బంధిత ఎంపీడీఓ కార్యాలయం లో పోస్టల్ బ్యాలట్ ఫిసిలిటెయేషన్ కేంద్రం ను ఏర్పాటు చేశామని,ఓటరు గా నమోదు అయిన మండలం లో తమ ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయం లో అన్ని ఏర్పాట్లు చేసారన్నారు. సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత మండలాల ఎంపీడీఓ ని సంప్రదించలన్నారు.పోలింగ్ స్టేషన్లను 100 శాతం తనిఖీ చేయలన్నారు. సంబంధిత ఎంపిడిఓ, సహాయ జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో గ్రామ పంచాయతీకి కేటాయించిన పోలింగ్





సిబ్బందికి శిక్షణ నిర్వహించాలాన్నారు.స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు.పోటీ చేస్తున్న అభ్యర్థుల రోజువారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేసి వారు ఖర్చు వివరాలు సమర్పించడంలో విఫలమైనట్లయితే, వారికి నోటీసులను జారీ చేయాలని పేర్కొన్నారు. మండల స్థాయి పంపిణీ కేంద్రం నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవులకు ఎన్నిక నిర్వహణకు అవసరమైన పూర్తి పోలింగు సామాగ్రిని స్వీకరించి, సంబంధిత ప్రిసైడింగు అధికారికి అందించాలాన్నారు.ఓటర్లకు ఫోటో ఓటరు స్లిప్పులను జారీ చేయలన్నారు పోలింగ్ ను సమర్ధవంతంగా పర్యవేక్షించి ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలను సరిగ్గా పంపించాలని తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ సహాయంతో అధికారిక ఎన్నికల ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ లోని ఎలక్షన్ ప్రోసెస్ మాడ్యూల్ నందు అప్ లోడ్ చేయలన్నారు. ఎంపికైన అభ్యర్ధులకు ఎన్నికల ధృవపత్రాలను జారీ చేయడం, వినియోగించిన, వినియోగించని బ్యాలెట్ పేపర్లతో కూడిన సీలు చేసినటువంటి కవర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర స్టేషనరీని అప్పగించాలని తెలిపారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా, డి ఆర్డీ ఓ వసంత, మాస్టర్ ట్రైనర్ లు మెరుగు రామరాజు నరసింహ మూర్తి, సురేందర్ రెడ్డి ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

హన్మకొండ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ ల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కాతుర్తి, కమలాపూర్ మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడతలో గల 69 గ్రామ పంచాయతీల సర్పంచ్, 658 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని మొత్తం 761 ప్రిసైడింగ్ అధికారులు, 1149 ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగింది. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈఓ రవి, డీపీఓ లక్ష్మీ రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన అడిషనల్ కలెక్టర్ మరో ఇద్దరు ఉద్యోగులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్, హనుమకొండ కలెక్టరేట్ లో శుక్రవారం ఏసీబి దాడులు కలకలం సృష్టించాయి. అదనపు కలెక్టర్, ఇన్ చార్జ్ డిఈఓ వెంకట్ రెడ్డి తో మరో ఇద్దరు ఉద్యోగులు గౌస్, మనోజ్ 60 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. పాఠశాల అనుమతులకు సంబంధించి లక్ష డిమాండ్ చేయగా 60 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వీరిని ట్రాప్ చేయడం తో పాటు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

# ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం

### గ్రామపంచాయతీ ఎన్నికల
### జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు
### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మైక్రో అబ్జర్వర్లకు
### ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

హనుమకొండ, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు. శుక్రవారంపంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్ కు కన్నుల వంటి వారు అని , వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని




తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని అన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్ణను అందజేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్ రెడ్డి ,రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి చూసి ఓటెయ్యండి


## ఇంటింటి ప్రచారం చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు





గోవిందరావుపేట, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, నెరవేర్చిన హామీలను చూసి ఓటు వేయాలని బి.ఆర్.ఎస్ నేతలు కోరారు. మండలంలో శుక్రవారం స్థానిక ఎన్నికలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించినారు. ప్రచారంలో భాగంగా వివిధ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి గోవిందరావుపేట గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పోరిక కిరణ్ కుమార్ కి మద్దతుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వార్డు సభ్యులను గెలిపించాలని, ఓటర్ల మద్దతు కూడగట్టుతు ప్రచారం నిర్వహించారు. పోరిక కిరణ్ కుమార్ గెలుపు గ్రామం అభివృద్ధి వైపు మలుపు కిరణ్ కుమార్ ఉంగరం గుర్తుకు ఓటు వేయడం ద్వారానే గ్రామంలోని అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాజీ రేడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. గోవిందారావుపేట సర్పంచ్ పోరిక కిరణ్ కుమార్ ఉంగరం గుర్తుకే మన ఓటు అన్నారు. ఈ ప్రచారాకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ హన్మంత రావు, మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు మాచినేని సాంబశివరావు, కీర్తి రవి, గోగినేని వెంకటేశ్వరరావు, బొల్లం శివ, కరుణాకర్, కీర్తి రవి, ఈర్లఅజయ్, నామవరపు గాంధీ, వెంకటేశ్వర్లు, గట్టయ్య, ఫకృద్దీన్, ఇంద్రరెడ్డి, లింగారెడ్డి, రామారావు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
(Special Original Jurisdiction)

W.P. No. OF 2025

Between:-

Veeraboina Madhukar S/o Veeraboina Mallaiah
Aged about 37 years, Occ: Agriculture and
Contesting candidate Sarpanch of Yellareddypalli
Grampanchayath, Venkatapur Mandal, Mulugu district
Telangana-506352 ...Petitioner


AND

1. The State of Telangana,
Rep. by its Principal Secretary,
Panchayatraj & Rural Development Department,
...Buildings, Hyderabad.

## సర్పంచ్ అభ్యర్థి పై హైకోర్టులో పిటిషన్ అధికారులకు నోటీసులు

### జారీ అయినట్లు సమాచారం

### స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతోనే హైకోర్టును ఆశ్రయించిన మధుకర్




వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన పోషాలు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. అయితే పోషాలు కు పదికి పైగా కేసులు ఉన్నప్పటికి తనపై ఎలాంటి కేసులు లేవని నామినేషన్ పత్రం లోని సెల్ఫ్ డిక్లరేషన్ లో నింపాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ ముందుగా స్థానిక ఆర్వోతోపాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా పోషాలుపై ఉన్న కేసుల వివరాలతో ఉన్న ఎఫైర్ కాపీలను సైతం అధికారులకు అందజేశాడు. అయినప్పటికీ ఆర్వోతోపాటు స్థానిక ఎన్నికల అధికారులు నిర్లక్ష్యంగా వివరించడంతో మధుకర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ తో పాటు ములుగు జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారి కి,ములుగు ఆర్డిఓ కు, వెంకటాపూర్ ఎంపీడీవో కు, ఆర్వోకు హైకోర్టు నుంచి నోటీసులు జారీ అయినట్లు సమాచారం. స్థానికంగా ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడం మూలంగానే తాను హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ తెలిపారు.

# అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్న శ్రీ భక్త రామదాసు భజన మండలి

ములుగు రూరల్,డిసెంబర్ 05;(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కేంద్రంలోని నగరేశ్వర స్వామి దేవాలయంలో 2004 ప్రారంభమైన శ్రీ భక్త రామదాసు భజన మండలి గా ఏర్పడి సుమా రు 21 సంవత్సరాలుగా కొనసాగుతూ ఆ భజన మండలి నేటికీ అదే వైభవంతో భజన సంకీర్తనలు పాడుతూ ఆ భగవాన్ నామ స్మరణలో నిత్యం ఆ భగవంతున్ని స్మరిస్తూ ఉండడం గమనార్హం. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం , సాయంత్రం డిసెంబర్ 5,,2025 రోజున తిరుమల తిరుపతి దేవస్థానం లో అఖండ హరినా మ సంకీర్తనలు చేస్తూ శ్రీ భక్త రామదాసు భజన బృందం చే నిర్వహించిన సంకీర్తనలు భక్తులను మైమరిపింప చేశారు. ముందు గా గణపతి దేవుని స్మరిస్తూ హరిహరుల పాటలతో కొనసాగించారు. ఈ అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు ప్రముఖ ఉపాధ్యాయుడు పోషన్న , రచయిత కొండ్ల శ్రీనివాస్, గంగిశెట్టి రాజ్ కుమార్, శానికొమ్ము రమణారెడ్డి -నాగమణి, ఎస్ ఎం యాదవ్,చుంచు రమేష్,ఆవుల వెంకన్న,గండు రవీందర్, మేరుగు రమేష్,కొత్తపల్లి రాజకు మారి, భాషబోయిన మహేందర్, కొలిపాక మహేందర్, గోపు కృష్ణ-రేవతి, పిట్టల రాధిక, యం.అరుణ తదితర భజన బృంద సభ్యులు పాల్గొన్నారు.








# గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ ను ఎన్నుకోవాలి



**నియోజకవర్గంలో 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం**

**ఏకగ్రీవాలకు తక్షణమే 25లక్షల ప్రభుత్వ నిధులు మంజూరు**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి,**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతోనే ఏకగ్రీవాలు**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 05,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా పరిధిలో అత్యధిక ఏకగ్రీవాలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే కావడం చాలా సంతోషమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లతో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న 110గ్రామ పంచాయతీలకు 10గ్రామ పంచాయతీలు అలాగే రెండవ విడతలో ఎన్నికలు జరగనున్న ధర్మసాగర్, వేలేరు మండలాలలో 2 గ్రామ పంచాయితీలు మొత్తం 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని పేర్కొన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాలలో విత్డ్రా కు నేటి వరకు సమయం ఉన్నందున మరిన్ని ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉందన్నారు. ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులకు తక్షణమే 25లక్షలప్రభుత్వ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు సర్పంచ్ ను ఎన్నుకోవాలని సూచించారు. ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఏ రకమైన అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం దగ్గరికి, ఎమ్మెల్యే దగ్గరకు రాలేరని దీంతో గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందని వెల్లడించారు. కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరితోనే అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఎక్కడా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. గడిచిన 2ఏళ్లలో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి అభివృద్ధి, సంక్షేమ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేవాదుల ద్వారా



నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండో పంటకు కూడా సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. నిజాయితీతో కూడిన అభివృద్ధి, అవినీతి లేకుండా సంక్షేమ పథకాల అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని తెలియజేశారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ ఛైర్పెర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మండలాధ్యక్షులు జూలుకుంట్లశిరీష్ రెడ్డి,గడ్డమీది సురేష్, కోళ్ల రవి,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, శంకర్,నెలమంచ అజయ్ రెడ్డి,చింత ఎల్లయ్య, కత్తులు కట్టయ్య, నియోజకవర్గ నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ జిల్లా నాయకుడు పాపి రెడ్డి



**పార్టీ లోకి ఆహ్వానించిన**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**

గణపురం రూరల్, డిసెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు చింతి రెడ్డి పాపిరెడ్డి శుక్రవారం భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. గండ్ర వెంకటరమణారెడ్డి అనంతరం కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, నాయకులు పేరాల దేవేందర్ రావు, పరుశురాంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో అంగజాల అశోక్ కుమార్ నామినేషన్ దాఖలు

**సర్పంచ్ గా అవకాశమిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**సర్పంచ్ అభ్యర్థి అంగజాల అశోక్ కుమార్**

**గతంలో సర్పంచ్ గా చేసిన అనుభవం**

కాటారం, డిసెంబర్ 05, మేజర్ సూర్య న్యూస్: శంకరం పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని శంకరం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంగజాల అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకరం పల్లి గ్రామంలో భారీ ర్యాలీతో ఊరేగింపుతో భారీ ఎత్తున జన సమీకరణతో ఆటపాటల కోలాటాలతో శనివారం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అంగజాల అశోక్ కుమార్ రేగులగూడెం సెక్టర్ లో తన అనుచరులతో నామినేషన్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో తను సర్పంచిగా గెలిపించాలని శంకరంపల్లి గ్రామ. ప్రజలను కోరారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసు కుంటూ వారి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని తెలియజేసారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికికి పోటి చేస్తున్న అని తెలిపారు. తనను కాంగ్రెస్ బలపర్చిందని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి, సామాన్య ప్రజల సమస్యల పై పరిష్కారం చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీ గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.



ఈసారికూడా గ్రామ ప్రజలు తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే, గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజల అన్నదండలు గతంలో చేసిన అభివృద్ధితో ప్రజల తోడ్పాటు అందిస్తారని నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివద్ధి దిశగా నడిపిస్తానని గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

**ఈనెల 7న గణపురంలో**

# మహా దివ్య పడిపూజ



గణపురం రూరల్, డిసెం బర్ 05 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 7 ఆదివా రం గణపురం మండల కేంద్రంలో అయ్యప్ప మహా దివ్య పడిపూజ నిర్వహించనున్నారు . శ్రీ శ్రీ పద్మనాభ గురుస్వామి ఆధ్వర్యంలో యామ సుధీర్ నారికేల గురు స్వామి(18 వ మెట్టు) ఈ నారి కేల మహా దివ్య పడిపూజను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నారు ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు భారీ ఏర్పాట్లు మహా దివ్య పడి పూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**అంబేద్కర్ వర్ధంతి సభను**

# విజయవంతం చేయాలి

తాడ్వాయి డిసెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు బండారు చంద్రయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.తాడ్వాయి మండల కేంద్రంలో నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి సభ నిర్వహించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలములోని కాల్వపల్లి,బయ్యక్కపేట,నార్లాపూర్, మేడారం,ఊరటం,కాటాపూర్, బీరెల్లి ,రంగాపూర్ తదితర గ్రామాల నుంచి మేధావులు దళిత బహుజన సంఘాల నాయకులు హాజరై వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎస్ జి ఎఫ్ క్రీడల్లో అదరగొట్టిన ఏకశిల విద్యార్థులు




**- ఒకే పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ఆల్ రౌండ్ షో**

**- అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- విద్యార్థి క్రీడాకారులను అభినందించిన చైర్మన్ తిరుపతిరెడ్డి**

వర్ధన్నపేట డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ (ఎస్ జీ ఎఫ్) రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఏకశిల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎస్ జీ ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-17 ఫుట్ బాల్, హాకీ, బేస్ బాల్, నెట్ బాల్ క్రీడా పోటీల్లో బాల బాలికలు పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. దీంతో పాటుగా హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుక్రవారం ఐనవోలు మండలంలోని ఈ టెక్నో పాఠశాలలో విద్యార్థులకు షీల్డులు బహుకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకశిల విద్యార్థులు క్రీడల్లో రాణించడం హర్షణీయమన్నారు. క్రీడలతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం మా లక్ష్యమన్నారు. దానికి అనుగుణంగానే పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించి తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ యండి. బాబా మాట్లాడుతూ క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుల ఇంచార్జి నర్సయ్య, పిఈటీ లు రజినీకర్, రాజేష్, రవీందర్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు

## కడియం శ్రీవారిని కలిసిన ఏకగ్రీవమైన వార్డు సభ్యురాలు



జఫర్ ఘడ్ , డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: మండలకేంద్రానికి చెందిన 13 వార్డ్ ఏకగ్రీవం కావడంతో ఎన్నికైన 13 వార్డ్ సభ్యురాలు ఇల్లందుల రాధిక- ఎల్ల స్వామి శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కల సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామపంచాయతీలు 13 వార్డ్ ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం. 13 వార్డ్ సమగ్ర అభివృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ 2 మాజీ ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి మండల కాంగ్రెస్ నాయకులు పట్టపురి విజయ్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్ పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ పై కేసు నమోదు

మహదేవపూర్ డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలో అధిక వేగంతో లారీ డ్రైవింగ్ తో వెళ్తున్న లారీని మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నాంపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి అనే లారీ డ్రైవర్ తాగిన మైకంలో లారీని ఓవర్ స్పీడ్ తో అజాగ్రత్తగా నడిపినందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

మహాదేవపూర్ డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కు చెందిన సోదరి అంకుల్ మొబైల్ ఫోన్ మహాదేవపూర్ బస్టాండులో పోగొట్టుకోగా మొబైల్ ను 5 నిమిషాలలో బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్ ను సంప్రదించిన బాధితుడి పిర్యాదు మేరకు స్పందించిన పోలీసులు ఐదు నిమిషాలలో పోగొట్టుకున్న ఫోన్ కనుగొని అందించడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## భారతదేశం అన్నికులాల సమ్మేళనం

### జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు



ఏటూరునాగారం, డిసెంబర్ 5,మేజర్ సూర్య న్యూస్:భారతదేశం అన్ని కులాల సమ్మేళనమని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఏక్భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హర్యాన, తెలంగాణ రాష్ట్రాల సమన్వయం చేసేందుకు, వారి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు బాషా వేశాధారణ, పండుగల గురించి పోటీలు నిర్వహించారు. దీంట్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని హర్యాన, తెలంగాణతో పాటు వివిద రాష్ట్రాల వేశాదారణతో నృత్యాలు చేశారు. విద్యార్థులో జాతీయ ఐక్యతా భావాన్ని పొంపోందించేందుకు కేంద్రప్రభుత్వం ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్,సుమన్,సమ్మయ్య, మాధురి,పద్మ,రవి ,శశిధర్, నాగరాజు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డు అభ్యర్థిగా బొబ్బిలి రాజుగౌడ్ నామినేషన్



మల్హర్, డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలో మూడవ విడత నామినేషన్లు ముగింపు నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలోని 1వ వార్డు సభ్యుడు అభ్యర్థిగా బొబ్బిలి రాజు గౌడ్ తాడిచెర్ల క్లస్టర్ లో శుక్రవారం రోజున నామినేషన్ దాఖలాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నుంచి పెద్ద ఎత్తున మద్దతు దారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



మహాదేవపూర్, డిసెంబర్ 5.మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్ శుక్రవారం పర్యటించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మూడో విడుత జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. మహాదేవపూర్, ఎల్కేశ్వరం, క్లస్టర్ వారిలో గ్రామ పంచాయతీల వారీగా సర్పంచులు వార్డు సభ్యులు నామినేషన్ల దాఖలు చేస్తున్న నేపథ్యంలోభద్రత పరమైన సూచనలు చేశారు. ఆయన వెంట మహాదేవపూర్ సిఐ నల్ల వెంకటేశ్వర్లు ఎస్సై పవన్ కుమార్, మహాదేవపూర్ రెండవ ఎస్సై శశాంక్ లు ఉన్నారు.

# సర్పంచ్ గా ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాము



### గణపురం మేజర్ గ్రామపంచాయతీకి జిల్లా స్థాయిలో గుర్తింపు తెస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో ఊహించని అభివృద్ధి చేస్తాం

### కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కట్కూరి రాధిక శ్రీనివాస్

### గణపురంలో కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం



గణపురం రూరల్,డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: సర్పంచ్ గా ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గణపురం మేజర్ గ్రామపంచాయతీకి జిల్లా స్థాయిలో గుర్తింపు తెస్తామని  భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గణపురం మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం  గణపురం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లు తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తమను ఆశీర్వదించాలని సర్పంచిగా అవకాశం కల్పించాలని కట్కూరి రాధిక శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా రాధిక శ్రీనివాస్ లు హామీ ఇచ్చారు.







## పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్: మొదటి విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పోస్టల్ బ్యాలెట్కు అర్హత ఉన్న సిబ్బంది తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాలల్లో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఆయా ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. శనివారం రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి, గణపురం మండలాల్లోని రైతు వేడుకల్లో శిక్షణా కార్యక్రమం జరుగుతుందని విధులు కేటాయించిన సిబ్బంది రేపు ఉదయం 10 గంటలకు రైతు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

## ప్రజల అభీష్టం మేరకే సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నాం

### ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తాం

### బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్ బాబు)



ఏటూరునాగారం,డిసెంబర్ 5,మేజర్ సూర్య న్యూస్: ప్రజల అభీష్టం మీదకే వేటూరి నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నామని ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ( లక్ష్మణ్ బాబు) అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలతా ప్రచారం సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ మా తాత ముత్తాతల నుంచి ప్రజలతో ఎంతో అనుబంధం ఉందని, జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గోదావరి నది ఉప్పొంగడంతో మా తాత, మా పెదనాన్న వాగులోని వరద నీరు ఇళ్లలోకి చేరుకుండా కట్టలు కట్టిన చరిత్ర ఉందన్నారు.మా తండ్రి కాకులమర్రి చక్రధర్ రావు సర్పంచ్ గా ఉన్న సమయంలో ప్రభుత్వంతో ఇళ్ల స్థలాలు, ఇళ్లను కట్టించడం జరిగిందన్నారు. మా తాత, మా నాన్న స్ఫూర్తితో వారి బాటలో మేము కూడా నడుస్తూ, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నామని, గ్రామ ప్రజలు మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని, వారి ఆశలను వమ్ముచేయకుండా, ప్రజల కోరిక మేరకే మా సతీమణి కాకులమర్రి శ్రీలతా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్అభ్యర్థిగా ముందుకు రావడంతో, ప్రజలు ఆదరిస్తున్నారనీ,భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని లక్ష్మణ్ బాబు అన్నారు.

# తిరుమలగిరి కొమురవెల్లి మల్లన్న స్వామి జాతర

## - ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనం
## - స్వామివారు స్వయంభుగా పూజలు అందుకుంటున్నారు

ఆత్మకూరు డిసెంబరు 05, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి కొమురవెల్లి మల్లన్న దేవస్థానం ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందు రోజు భోగినాడు అంగరంగ వైభవంగా జరిగే జాతరతో భక్తుల హృదయాలను ఆనంద పరుస్తోంది. ఈ జాతరలో వేలాది మంది భక్తులు అన్ని ప్రాంతాల నుండి తరలి వచ్చి మల్లన్న స్వామి దర్శనం చేసుకొని ఆధ్యాత్మిక ఆనందంలో మునిగి ఈ పవిత్ర జాతరలో ప్రత్యేక ఆకర్షణ "కళ్యాణ బలం". స్వామివారి సన్నిధిలో జరిగే ఈ మహోత్సవంలో భక్తులు తమ కోరికలతో, ఆశలతో, నమ్మకంతో పాల్గొంటారు. మల్లన్న స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించినవారికి ఆయన అనుగ్రహం తప్పక లభిస్తుందని భక్తులు నమ్ముతారు. సంతానం లేని దంపతులకు స్వామివారి దర్శనంతో సంతాన ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. రోగగ్రస్తులు, దుఃఖితులు స్వామి ఆశీర్వాదంతో ఆరోగ్యం, ఆనందం పొందుతారు. నిరాశ్రయులు ఆశ్రయం పొందుతారు, దిక్కులేని వారికి తోడు స్వామివారి తోడు లభిస్తుంది. చెవిటివారికి వినికిడి, అందులకు దృష్టి లభించిందని అనేకులు సాక్ష్యాలు చెబుతున్నారు.

ఈ జాతర రోజుల్లో శ్రీ కొమురవెల్లి మల్లన్న పరిసర గ్రామాలలో దేవభూమిగా మారిపోతుంది. భక్తుల నినాదాలతో, హారతులతో, అగరుబత్తుల సువాసనతో, చుట్టూ ఆ ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోతుంది. మల్లన్న స్వామి భక్తుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాడు ు ఆయన దర్శనమే దివ్య చికిత్స, ఆయన ఆశీర్వాదమే పరమ ఐశ్వర్యం. ఈ భోగినాడు, మీరు కూడా కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకొని జీవితంలో శాంతి, ఆనందం, ఐశ్వర్యం పొందండి. జై మల్లన్న! శ్రీశ్రీ కొమురవెల్లి మల్లన్న దేవుని మహా అద్భుత క్రియ

గత పూర్వకాలం నుండి ప్రసిద్ధిగాంచినది. కొమురవెల్లి మల్లన్న స్వామి గుట్టకు పడమరలో 500 గజాల దూరంలొ స్వామి వారి ప విత్ర స్నానాలకు కొలను ఉండేది అందులో శాయంపేట రజక సోదరులు మురికి బట్టలను ఉతికేవారు. ఒకరోజు స్వామివారి కోపంతో ఉతికి ఎండేసినా బట్టలు గాలిలో ఎగసి గాలిలోనే మంటలు మండి పూర్తిగా కాలిపోయినాయి. దినిని భక్తులు మహా అద్భుతంగా భావించారు. ఆరోజు నుండి ఇప్పటివరకు రజక సోదరులు బట్టలు ఉతకడం ఆపేశారు.

**కలలో దర్శనం కూడా మహాద్భుతం**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పాండవుల కొమురయ్యకు కలలో వచ్చి గుడి కట్టాలని దర్శించే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామివారు చెప్పినట్లు తెలుసుకొని 40 సంవత్సరాల క్రితం తిరుమలగిరి గ్రామ నివాసి మోరే శంకర్ రావును తోడుకొని వెళ్లి ఆత్మకూరు ,తిరుమలగిరి ,ఆరేపల్లి ,శాయం పేట ,గుడెప్పాడు, పత్తిపాక గ్రామాలలో భక్తుల వద్ద చందాలు వసూలు చేసి స్వామివారికి "తౌతు" చేపించి తవుతు నిలబెట్టడానికి ఇటుకలతో తౌతు చుట్టు నిర్మాణాలు చేసి రంగులు వేయించారు . ధ్వజస్తంభం నిర్మించారు . పట్నాలు వేయడానికి గర్భగుడి ముందు చదును చేసి ప్లాటుఫారం నిర్మించారు .పవిత్ర స్నానాల గురించి బావి తవ్వించారు. చెట్లు నాటారు. శ్రీ కొమురవెల్లి మల్లన్న గుట్టకు దక్షిణాన 10 గజాల దూరంలో ఎల్లమ్మ తల్లి ని ప్రతిష్టించారు.

గడ్డి సమ్మయ్య మిరియాల ఐలయ్య ఇరువురి సహాయ సహకారములు శ్రీ కొమురవెల్లి మల్లన్న మహిమలు తెలుసుకున్న గడ్డి సమ్మయ్య పూజా కార్యక్రమం 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. సమ్మయ్య కుమారుడు గడ్డి అయిలయ్య మహిమగల దేవుని కార్యక్రమములు కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్రీ కొమురవెల్లి మల్లన్న జాతరకు చలువ పందిళు ్లవేస్తూ జాతరకు సకల ఏర్పాట్లు చేయుచూ స్వామివారి మహిమలను కొనియాడుతున్నారు. అంత పెద్ద గుట్ట పగిలి స్వామి వారు వెలసినారు కనుక స్వయంభు గా పూజలు అందుకుంటున్నారు అని చెప్పుకోవచ్చు.

శ్రీ మల్లికార్జున స్వామి వారికి పడమర గోపన్న చెరువు శ్రీ మల్లికార్జున స్వామి వారి కి పడమర ఉన్నటువంటి కట్టమైసమ్మ కట్టకు దక్షిణాన చెరువు ఉండేది దానిని గోపన్న చెరువు అనే వారు. కాలక్రమేణ పై నుండి వరదలు వచ్చి చెరువు కట్ట తెగి ఆ చెరువు అంతరించిపోయింది. కట్ట మైసమ్మ ఆ కట్టను కాపాడింది. గనుక కట్ట మాత్రం మిగిలిపోయింది దానిని ఇప్పుడు గోపన్న గండి అని పిలిచేవారు.

**సంక్రాంతికి పట్నాలు బోనాలు**

తిరుమలగిరి ,గుండ్లపల్లి (ఆరేపల్లి) ,శాయంపేట ,పత్తిపాక గూడెప్పాడు ఆత్మకూరు తదితర గ్రామాల నుండి సంక్రాంతికి ముందు రోజు అయినా భోగి రోజు నాడు కొమురవెల్లి మల్లన్న స్వామి వారి కి అంగరంగ వైభవంగా 50 కుటుంబాల కు తగ్గకుండా పట్నాలు వేసి బోనాలు చేసి భోగి సాయంత్రం నాలుగు గంటల నుండి తెల్లవారి ఉదయం 11 గంటలకు జాతర నిర్వహిస్తున్నారు. ఈ జాతర సమయం అంతా అన్నదాన వితరణ చేస్తున్నారు. పూజారులుగా గడ్డి సమ్మయ్య మిరియాల ఐలయ్య పూజా కార్యక్రమాలు చేస్తున్నారు



మల్లికార్జున స్వామి వారికి పూజారులుగా గడ్డి సమ్మయ్య మరియు తన కుమారుడు గడ్డి అయిలయ్య తన కూతురు అందరూ మల్లికార్జున స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని కొలిగాడుతున్నారు. **- మిరియాల ఐలయ్య**

శ్రీ మల్లికార్జున స్వామి వారికి ధూప దీప నైవేద్యముల పూజ చేస్తూ స్వామివారి మహిమలను చాటి చెప్పుచు పూజాక్రతువులు చేస్తున్నారు





మల్లికార్జున స్వామి వారి జాతర సమయములో సంబంధిత అధికారులు స్పందించి చలువ పందిళ్ళు వేసి భక్తులకు త్రాగునీరు సౌకర్యం భక్తుల స్నానాలకు నీటి వసతులు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు స్వామివారి భక్తుల సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాట్లు చేయాలి. భవిష్యత్తులో కూడా స్వామివారికి గుడి నిర్మించాలి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్వామివారి ఆలయానికి" దేవాలయం నిర్మించి గోపురం కట్టించి" ధ్వజస్తంభం ఏర్పాటు చేసి పట్నాలు వేయుటకు



పీఠము నిర్మించి బోనాలు పెట్టుటకు తగు ఏర్పాట్లు చేయాలి" జాతర సమయంలో చలువ పందిళ్ళు వేయాలి భక్తుల సౌకర్యార్థం స్నానాలకు గదులు నిర్మించాలి నీటి వసతి కల్పిస్తూ నీళ్ల ట్యాంకు నిర్మించాలి . భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**- రంపిస లక్ష్మి కాంత ప్రసాదరావు 9849552844.**

**భవాని మాత ఆలయ నిర్మాణ దాత దామెరుప్పుల సురేష్**





భవాని మాత ఆలయ నిర్మాణ దాత మరియు విగ్రహ దాత ఆత్మకూరు వాసి దామెరుప్పుల సురేష్ మల్లికార్జున స్వామివారి కి పడమరన ఉన్నటువంటి భవాని మాత ఆలయం దామెరుప్పుల సమ్మయ్య కుమారుడు దామెరుప్పుల సురేష్ సహాయ సహకారాలతో సమ్మయ్య అజమహాయసులో భవాని మాత ఆలయం నిర్మించారు

# యుటిఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేద్దాం



డోర్నకల్ డిసెంబర్ 05: మేజర్ న్యూస్ (సూర్య) డిసెంబర్ 7వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగ నున్న టీఎస్ యుటిఎఫ్ జిల్లావిస్తృత కార్యవర్గ సమావేశాన్ని అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మరియు ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లావిస్తృత కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ వేదిక విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉపాధ్యాయుల సమస్యలు మరియు ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకొస్తున్న నూతన సంస్కరణలు వీటి వలన ఉపాధ్యాయులపై,విద్యార్థులపై పడే ప్రభావం గురించి విస్తృతంగా చర్చించడానికి ఒక ముఖ్యమైన అవకాశం అన్నారు. ముఖ్యంగా చర్చించే అంశాలు: జాతీయ విద్యా విధానం అమలు, దాని పర్యవసానాలు. పదోన్నతులు, బదిలీల సమస్యల పరిష్కారం. కొత్త పీఆర్సీ సాధనపై భవిష్యత్తు కార్యాచరణ. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, ఆర్థికపరమైన ఇబ్బందులు. ఈ సమావేశంలో జరిగే చర్చల ద్వారా తమ సంఘం యొక్క భవిష్యత్తు కార్యాచరణ చేపట్టాల్సిన కర్తవ్యాలు మరియు పోరాట మార్గాలపై స్పష్టత లభిస్తుందని వారు పేర్కొన్నారు. కావున, మండలంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు, సభ్యులు మరియు సానుభూతిపరులు తప్పకుండా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని, తద్వారా ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు లక్ష్మి ప్రసాద్,రామకృష్ణ,రాములు,అనిత,వర లక్ష్మి, అమీన,సతీష్,అమీన్,అజయ్ సింగ్,రేణుక,శాంతకుమారి,సీత రాములు, సీతరమారావు పాల్గొన్నారు.

# జరా ఈ రోడ్డు చూడండి

## - బాణాపురం 5 వార్డ్ ఇందిరమ్మ కాలనీలో రోడ్డు వెయ్యాలి
## - జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్





జనగామ టౌన్ డిసెంబర్ 5మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణంలో ఐదో వార్డ్ ఇందిరమ్మ కాలనీలో రోడ్డు వేయాలని జనగామ కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ శ్రీకాంత్ మెమోరాండం సిపిఎం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఐదో వార్డులో ఇందిరమ్మ కాలనీ రోడ్డు జనగామ బ్రిడ్జి నుండి ఎల్లముల పోయే రోడ్డు గుంతలు గుంతలుగా మారి అనేక ప్రమాదాలకు గురవుతున్నారు అని అన్నారు స్కూల్ కు వెళ్లే దారి ఆటోలు బస్సులో మరియు ఏసీ రెడ్డి నగర్ ఎల్లముల సిద్దంకి పెద్దరాంచర్ల శ్రీనివాసపురం పోచన్నపేట కొలనుపాక గ్రామాలను కలుపుతూ పోయే రోడ్డు కావున అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్పెషల్గా సందర్శించి రోడ్డు సాంక్షన్ చేయాలని అన్నారు. జనగాం మున్సిపాలిటీ కమిషనర్ అనేక సందర్భాల్లో దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదు అని అన్నారు. లేకపోతే బాణాపురం మరియు వివిధ గ్రామాల ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య పల్లెర్ల లలిత నాయకులు ధరావత్ మహేందర్ దూసరి నాగరాజు వసంత ప్రభుదాస్ పద్మ అపర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ,ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం

## - కలెక్టరేట్ కార్యాలయంలో రైతులకు స్టాల్ ఏర్పాటుకు అవకాశం
## - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



లింగాలఘణపురం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలో ఎంపిక చేసిన 30 మంది “కృషి సఖీల” శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, రైతులు, స్వయం సహాయక సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ (ప్రకృతి) వ్యవసాయం అనేది రసాయన రహిత వ్యవసాయ విధానం తో కూడుకొని ఉండడం వల్ల అనారోగ్య సమస్య లు రావన్నారు.ఇది పశువులను (ప్రత్యేకంగా దేశవాలి ఆవు జాతులను) సమగ్రంగా ఉపయోగించుకుని రైతు పొలంలోనే తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం,బీజామృతం,నీమాస్త్రం, దశపర్ణి వంటి జీవ పదార్థాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చున్నారు.ప్రకృతి వ్యవసాయం వల్ల పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయాన్నారు.



అధిక రసాయన వినియోగం కారణంగా మట్టి సారవంతత తగ్గడం, నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్నాయాన్నారు.రైతు ఖర్చులను తగ్గిస్తూ, పర్యావరణానికి హితంగా ఉండే సహజ వ్యవసాయన్ని జాతీయ సహజ వ్యవసాయ మిషన్ భారత ప్రభుత్వం జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని ఇందులో భాగంగా జనగామ జిల్లాలో 12 మండలాల్లో 15 క్లస్టర్లు ఎంపిక అయ్యాయన్నారు.రైతు నుండి రైతు ద్వారా విస్తరణ శిక్షణ వ్యవస్థ కృషి విజ్ఞాన కేంద్రాలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు స్థానిక సహజ వ్యవసాయ సంస్థలు శిక్షణ కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. జిల్లాలో మారి స్వచ్ఛంద సంస్థ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని రైతు మాస్టర్ ట్రైనర్లు ఎంపిక చేసి, వారు ఇతర రైతులకు శిక్షణ ఇస్తారన్నారు.జనగాం జిల్లాలో ఎంపిక చేసిన 15 క్లస్టర్లలో రైతుల వివరాలు సేకరించి, సంబంధిత రైతుల పొలాల మట్టి నమూనాలను మట్టి పరీక్ష కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు.సహజ వ్యసాయం ద్వార పండించిన కూరగాయలను, ఇతర పంటల ఉత్పత్తులకు మార్కెట్ సహకారం అందించటానికి కలెక్టరేట్ కార్యాలయం లో స్టాల్ ఏర్పాటు కు అవకాశం కల్పిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమం ప్రారంబానికి ముందు మైలారం వెంకన్న అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో చేపడుతున్న వాన పాము ల ఎరువుల తయారి (వర్మి కంపోస్ట్), వర్మి వాష్ ప్రకృయ ని కలెక్టర్ పరిశీలించారు.బయో చార్ తయారి విధానం సందర్శించి తక్కువ ఖర్చు తో ఇంకుడు గుంతల ను పొలం గట్ల వెంబడి బయో చార్ తో అనుసందించి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.దేశవాళి ఆవు ల పేడ గోమూత్రం ద్వార తయారు చేయబడిన బిజమృతం, జివమృతం (ఘన మరియు ద్రవ) ఆకుల కాషాయం మజ్జిగ తో తయారు చేసిన శిలీంద్ర నాశకలను సందర్శించార ఈ కార్యక్రమంలో మారి సంస్థప్రతినిధులు, వ్యవసాయఅధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఎన్నికల సమరంగా మారిన రామన్నగూడెం

## - ఒకే సమయంలో ఇరువర్గాల ప్రచారం

నెల్లికుదురు డిసెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెంలో ఎన్నికల ప్రచారంపోటా పోటీగా కొనసాగుతోంది.శుక్రవారం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగాఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రావుల సతీష్,బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బండ శ్రీను తమకు వేయాలంటే తమకు ఓటు వేయాలంటూ పోటాపోటీగాఎన్నికల ప్రచారాన్ని ఒకే సమయంలో వేరువేరుగాప్రచారం చేస్తూ గ్రామస్థులలో ప్రత్యేక ఆసక్తిని సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిరావుల సతీష్ కత్తెర గుర్తుకుఓటు వేయాలని, బిఆర్ఎస్ అభ్యర్థిబండి శ్రీను ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ రెడ్డి, సతీష్, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యుల అభ్యర్థులు కవిత, సిహెచ్ సంధ్యారాణి, వెంకన్న, శ్రీను , జగదీష్, యాదమ్మ, రఘుపతి, సావిత్రి, యశోద,మధులను గెలిపించాలని కోరారు.





# ఉపసర్పంచిగా ఎన్నో సేవలందించా సర్పంచ్‌గా గెలిపించండి సేవలు అందిస్తా

## - స్వతంత్ర అభ్యర్థి ఆకుల వెంకన్న
## - ఇంటింటి ప్రచారంతో ఆకట్టుకుంటున్న అభ్యర్థి



నెల్లికుదురు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) గతంలో గ్రామానికి ఉప సర్పంచ్ గాఎన్నో సేవలు చేసి అనేక సమస్యలపై గళమెత్తిన తనకు ఓటేస్తే నెల్లికుదురు మేజర్ గ్రామపంచాయతీ రూపురేఖలు మారుస్తానని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆకుల వెంకన్న ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.శుక్రవారం మండల కేంద్రంలో తన కుటుంబ సభ్యులు, మద్దతుదారులతో కలిసి ప్రచారాన్ని కొనసాగించి ఉంగరం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆకుల రవి, ఆకుల యాకయ్య,రాకేష్, ఆకులు చిన్న వెంకన్న,వికాస్, ఎన్ నాగన్న,రమేష్ ఎనబోతుల వెంకటమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# మన తండాలను అభివృద్ధిచేసే విధంగా కృషి చేస్తా

## - నల్లగుట్టతండా సర్పంచ్ అభ్యర్థి హేమలత
## - రెండు మూడు వార్డు సభ్యులు ఏకగ్రీవం





నెల్లికుదురు డిసెంబర్5 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్నికల నేపథ్యంలో భాగంగామండలంలోని నల్లగుట్ట తండాకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోతు హేమలత మన తండాలను అభివృద్ధిచేసే దిశగా కృషిచేస్తానని అన్నారు.శుక్రవారం ప్రచారంలో భాగంగాతండాలోప్రతి ఇంటికి వెళ్ళితాను గెలిస్తే చేసే అభివృద్ధి పనులను వివరిస్తూతనకు వచ్చిన ఫుట్బాల్ గుర్తుకు అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. నల్లగుట్ట తండాకు చెందినకాంగ్రెస్ 2 వార్డుఅభ్యర్థిగుగులోతు లక్ష్మణ్,మూడవ వార్డు అభ్యర్థి బాలాజీ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అంగన్వాడి ఉద్యోగానికి రాజీనామా

## - సర్పంచ్ బరిలో నిలిచిన మహిళ



ఆత్మకూరు డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళగ్రామానికి చెందిన ఓ అంగన్వాడి ఆయా తన ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచినది గత 20 సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్లో ఉద్యోగంలో చేరి పిల్లలకు వివిధ సేవలందించి నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా సేవలందించాలని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఆర్షం ఇందిరా శుక్రవారం రోజు మూడో విడత నామినేషన్ లో చివరి రోజు గ్రామ సర్పంచిగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకో పోతోంది .ఏది ఏమైనా గ్రామ సర్పంచ్ గా గెలిచి నేను గ్రామానికి సేవ చేయారని ఉద్దేశంతో తన ఉద్యోగానికి రాజీనామాచేశానని ఆమె తెలిపారు.

# మానసిక వికాసం పై అవగాహన కార్యక్రమం

## - ప్రముఖ జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్





ఆత్మకూరు డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్పెక్ట్రా హై స్కూల్ లో మానసిక ఆరోగ్యం గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రముఖ జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేసుకుని చదవాలని అలాగే ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. పరీక్షలలో పాస్ అవుతామా ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు గంజాయి ,కోకెన్, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. ప్రతి పాఠశాలకు వంద గజాల ఆవరణంలో ఎలాంటి పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని సూచించారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు అయినా, వాటి నుండి విముక్తి పొందడానికి 14416 టెలీమానస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వాటి నుండి ఎలా బయటపడాలో తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.స్పందన, సూపర్వైజర్ కె. సంపత్, సోషల్ వర్కర్ నరేష్,ఏ ఎన్ ఎమ్ సిహెచ్. సునీత మరియు ఆశ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లక్ష్మారెడ్డికి మంత్రి పొన్నం అభినందనలు



భీమదేవరపల్లి, డిసెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామ సర్పంచ్‌గా కేతిరి లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్మారెడ్డి సహా గ్రామ ప్రజలను అభినందించారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రభుత్వంపై చూపిన నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల మంజూరు అవసరమని సర్పంచ్ లక్ష్మారెడ్డి కోరగా, మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి దిశగా నడిపించాలని మంత్రి సూచించారు. తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తానని సర్పంచ్ లక్ష్మారెడ్డి తెలిపి, గ్రామస్తుల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచార హోరు

- గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న , మాజి ఎంపిపి, బీఆర్ఎస్ శ్రేణులు
- మాజీ ఎంపిపి, బీసీ జేఏసీ కన్వీనర్ చౌదరపల్లి శేఖర్





లింగాలఘణపురం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. బిఆర్ఎస్ క్యాంపెయిన్ జోరు పెంచింది.లింగాలఘణపురం మండలం కళ్లెం, జీడికల్, మంతోని గూడెం, సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ లింగాలగణపూర్ మాజీ వైస్ ఎంపీపీ జనగాం జిల్లా బీసీ జేఏసీ కన్వీనర్ చౌదరపల్లి శేఖర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండ శోభ చంద్రమౌళి అభ్యర్థిత్వానికి మద్దతుగా కత్తెర గుర్తుకు ఓటువ్యాలని మరియు వారి వార్డు సభ్యుల అభ్యర్థులతో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గోవడం జరిగింది.కీలక నేతలతో పాటు కార్యకర్తలు ఊరు మొత్తం పర్యటిస్తు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తున్నారు. వివిధ వర్గాల ప్రజలతో సమావేశమవుతున్నారు. కాంగ్రెస్,మోసాలను ఓటర్లకు తెలియజేస్తూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బండ శోభ చంద్రమౌళి కత్తెర గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు.బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బండ శోభ చంద్రమౌళి కి ఓటేస్తామని పలుచోట్ల మద్దతులు తెలుపుతున్నారు.వారితో పాటుగా మండల పార్టీ నాయకులు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల ఉసురు తీస్తున్న ప్రభుత్వం

## - రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి వినతి



మహబూబాబాద్ డిసెంబర్ 05మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల ఉసురుతీస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు.శుక్రవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 20 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రిటైర్మెంట్ బకాయిలు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని,ఉద్యోగులకు,రిటైర్మెంట్ బకాయిలు రాక కుటుంబ అవసరాలు తీరక,ఆర్థికపరమైన ఒత్తిడితో ఇప్పటివరకు 28 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.అంతేకాకుండా అనారోగ్యంతో చనిపోయిన వారికి రావలసిన,వారు దాచుకున్న టి ఎస్ జి ఎల్ ఐ, జెడ్పి జిపిఎఫ్, సరెండర్ లీవ్, లీవ్ ఎన్కాష్మెంట్, కమిటేషన్, ఇవన్నీ కూడా ఉద్యోగి తన జీతం నుండి దాచుకున్న డబ్బులు, ప్రభుత్వానికి వారు దాచుకున్న డబ్బులు ఇవ్వటానికి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ రిటైర్డ్ ఉద్యోగుల మానసికమైన ఒత్తిడిలకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం నెలకు ఒక్కంటికి రూ, 15 వేల కోట్ల నుండి రూ,20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నదని,ఉద్యోగులు 35, 40 సంవత్సరాల వరకు ప్రభుత్వానికి సేవ చేస్తే వారి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బహుమతి ఆత్మహత్యలు ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ సమస్య పై నాకు పూర్తి అవగాహన ఉందని త్వరలో జరగబోయే శాసనమండలి సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంకా బద్రి నారాయణ,ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్, గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, టి. మురళీధరస్వామి, యోగేశ్వరరావు , సుంకరి వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, ఇమామ్, కోలా దర్గయ్య, రమేష్ బాబు,ఎం.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరాచారి బలిదానం అత్యంత బాధాకరం

- పోరాటాల ద్వారానే బీసీ డిమాండ్స్ సాధించాలి
- ఆత్మహత్యలకు ఎవరు పాల్పడవద్దు
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య, హైదరాబాదులో ఈశ్వరాచారి ఆత్మహత్యకు పాల్పడడం అత్యంత బాధాకరమని, పోరాటాల ద్వారానే బీసీ రిజర్వేషన్స్ సాధించుకోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడ వద్దని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాట పాముల వెంకట్రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారి ప్రాణత్యాగం చేసిన విధంగా బీసీ రిజర్వేషన్స్ కోసం ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యా ఉద్యోగ రంగాలలో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్స్ చట్టబద్ధంగా ఇస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి బీసీలకు ద్రోహం చేశారన్నారు. 9వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలను దగా చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో బీసీలకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం కేవలం 17 శాతంరిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహిస్తుండడం బీసీలకు నిరాశ నిస్పృహ లకు గురిచేసిందన్నారు. బీసీలు ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్న పాలకులు పట్టించుకోకుండా దగా చేస్తున్నందున ఈశ్వరాచారి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ప్రాణ త్యాగం చేయడం ఆవేదన కలిగిస్తున్నదని ఇది ప్రభుత్వ హత్యేగానే భావించాల్సి ఉంటుందన్నారు. ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ల అమలుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని లేనిచో రాష్ట్రం అగ్నిగుండంగా మారితే అందుకు పాలకులే బాధ్యత వహించాలని వెంకట్రాములు హెచ్చరించారు.

# పోటా పోటీగా నామినేషన్లు

- పెద్ద సంఖ్యలో సర్పంచి పదవికి నామినేషన్లు దాఖలు
- పోటీలో ఎక్కువ యువతి యువకుల ఉత్సాహం





ఆత్మకూరు డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మూడో విడత చివరి రోజున ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిసింది . సర్పంచ్ పదవికి పార్టీల ప్రమేయం లేనందున పోటాపోటీనా తగ్గేదే లేదు అన్నట్లు నామినేషన్ లు వేసినారు. మండలంలోని నీరుకుళ్ళ ,గూడెప్పాడ్ కటాక్షపూర్ ,పెంచికల పేట ,అక్కంపేట ఆగ్రామ్ పహాడ్ ,మల్కపేట, కొత్తగట్టు ,నాగయ్య పల్లి చౌళ్ళపల్లి ,లింగమడుగు పల్లి ,పెద్దాపురం, హౌస్ బుజుర్గు ,తిరుమలగిరి ,ఆత్మకూరు తదితర 16 గ్రామాల్లో పెద్ద ఎత్తున నామినేషన్ లు వేసి అభ్యర్థులు ఎంతో ఉత్సవంగా కనబడ్డారు .ఏదేమైనా వారి భవిష్యత్తు ఓటర్లపై ఆధారపడి ఉందని పలువురు తెలిపారు.

# కాంగ్రెస్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పిండొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడండి
- గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



గూడూరు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు శుక్రవారం రోజున మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లు మండలంలోని 41 గ్రామపంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల ప్రచార కార్యక్రమానికి గ్రామాలలోని ప్రజలు ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లను బ్రహ్మరథం పడుతూ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్ లు మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రామం కూడా అభివృద్ధికి నోచుకొలేదు అని కాంగ్రెస్ మద్దతుతో భరీలో నిలిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేయాలనిరాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రేయంబర్స్మెంట్ ప్రవేశ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టి ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేదల కోసం ఆలోచించే పార్టీ దేశంలో ,రాష్ట్రంలో ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని దీనిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.రేవంత్ సర్కార్ ఏర్పడిన తరువాత సన్నబియ్యం ,ఉచిత విద్యుత్ ,మహిళలకు ఉచిత బస్ ,భూ భారతి,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్ళు,ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అంతే కాకుండా గ్రామ ప్రజలే కేంద్రంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేద వాడికి కూడా న్యాయం జరగలేదని .గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి అప్పుడు మీ గ్రామాల అభివృద్ధి ఏంటో చూపిస్తా అని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపించి అభివృద్ధి పై నిలదీయండీ ఖగ్రామాల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించి అభివృద్ధి కి పాటు పడాలని వారు కోరారు.దున్నపోతు కు గడ్డి వేసి బఱ్ఱె పాలు పిండోద్దు అని కోరారు.అధికార పార్టీ వారిని గెలిపించి అభివృద్ధి పై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్గం శిల్పారెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి మండల యూత్ అధ్యక్షులు బొల్లి కొండ మధు,యాదవ రెడ్డి, తాటి బుచ్చయ్య, రవి సింగ్ రాథోడ్, భాస్కర్,ఈరియా, నిరంజన్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- బొమ్మెర రమ అశోక్
- ప్రచారంలో తమదైన శైలిలో దూసుకుపోతున్న రమ





నెల్లికుదురు డిసెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ బలపరిచినసర్పంచ్ అభ్యర్థి బొమ్మెర రమ అశోక్ శుక్రవారం గ్రామంలో ప్రచారంనిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి గతంలో తనభర్త సర్పంచ్గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు,తనకు అవకాశం కల్పిస్తే చేసే అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. తనకు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించినఎమ్మెల్యే మురళి నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తులు గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతోగ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు భరోసాకల్పిస్తున్నారు. వారితో కాంగ్రెస్ గ్రామశాఖఅధ్యక్షులు పల్లె యాకయ్య. బూముల శ్రీను, మంద శ్రీను, వంగాలఈశ్వర్, బమ్మెర వెంకన్న ఉన్నారు.

# అత్యధిక ఓట్లు వేసి గెలిపించగలరు

- గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
- వంగపల్లి సర్పంచ్ అభ్యర్థి కొమిరె రామస్వామి
- గ్రామాభివృద్ధి నా కర్తవ్యం





జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్): మద్దూర్ గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని వంగపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొమిరె రామస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వంగపల్లి గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రోడ్లు మరియు వాటర్ సమస్యలు ఐకెపి సెంటర్ ఏర్పాటుచేసి ,అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం,యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం

- జిల్లా ఎస్పీ శబరిష్
- జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



మహబూబాబాద్ డిసెంబర్05మేజర్ న్యూస్ (సూర్య): సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీగా నూతన బాధితుల స్వీకరించిన శబరీష్ ను దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండాలని, ఏ సమస్య వచ్చిన తనను కలుసుకోవచ్చున్నార. ఈ కార్యక్రమంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కట్కూరి ప్రసాద్, కార్యదర్శి ఇరుకుల కిరణ్ కుమార్, నాయకులు లేత ఆకుల గోపి,మాదాసు మహేష్,గంగుల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

- లద్నూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి రాగుల స్వరూప సారయ్య






జనగామ టౌన్ డిసెంబర్ 05మేజర్ న్యూస్ సూర్య : జనగామ నియోజకవర్గం మద్దూరు మండలంలో లద్నూర్ గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని లద్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రాగుల స్వరూప-సారయ్య అన్నారు. శుక్రవారం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో ఊరేగింపుగా లద్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కోలాటాలు బాణసంచా కాల్చి పండగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లద్నూరు గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి గుండెబోయిన ఉష విస్తృత ప్రచారం

- బొట్టు పెట్టి ఆశీర్వదించండి అంటున్న ఉష



నెల్లికుదురు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుండె బోయిన ఉష అశోక్ యాదవ్ శుక్రవారం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తన మద్దతు దారులతో కలిసి గల్లి గల్లి లో తిరుగుతూ బొట్టు పెడుతూ తనకు కేటాయించిన రింగు గుర్తుకు ఓటేయాలని ప్రాధేయ పడుతున్నారు. భారీ మెజార్టీ తో గెలిపిస్తే గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా నాయకుడుగా కాకుండా సేవకుడుగా పని చేస్తానని అన్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు మల్ల య్య, కాంగ్రెస్ మండల కార్యదర్శి సొంటి రెడ్డి అశోక్ రెడ్డి,సీనియర్ నాయ కులు కిషన్ రావు, బాలకృష్ణ, జేందర్ నరసమ్మ,బండారు లక్ష్మి తోపాటు ఉన్నారు.

# పటేల్ గూడెం గ్రామ ప్రజలు ఆశీర్వదించండి

- ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి
- మీ ముందుకు బిఆర్ఎస్ అభ్యర్థిగా వస్తున్న ఆశీర్వదించండి కడ్దూరి సోమన్న



లింగాలఘనపూర్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎవరి ఇండ్లు, ఎవరి భూములు కబ్జా చెయ్యనివ్వను నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ ప్రజలతో మరియు నాకన్నా పెద్దవారితో గౌరవంగా వ్యవహరిస్తాను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే పంచాయితీ ద్వారా జరిగే ప్రతి పనికి, వచ్చిన ప్రతి రూపాయికి ప్రజలందరికీ లెక్క చెపుతాను. గ్రామాభివృద్ధి కోసం నా హామీలు, శాంతి–సౌహార్ధం నిలబడేలా ప్రతీ సమస్యను న్యాయంగా పరిష్కరిస్తాను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే పేదవారి సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు ం శాశ్వత పరిష్కారం చేస్తాను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ఒక్కింటికీ మిస్ కాకుండా అందరికీ చేరేలా చూస్తాను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎలాంటి అక్రమాలు, బెదిరింపులు గ్రామంలో జరగనివ్వను. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే యువతకు అవకాశాలు, మహిళలకు సపోర్ట్, రైతులకు సాయం తీసుకువస్తాను అభివృద్ధి దిశగా కలిసి ముందుకు గ్రామాభివృద్ధి కోసం ముందుకు సాగుతాము. ప్రజల మంచికే పని చేసే నేతలతో కలిసి గ్రామ సేవ చేయడం, మీ ఆశీర్వాదం నా బలం ం అదే నా లక్ష్యం మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరు.

# వడిచెర్ల గ్రామ పంచాయితి పై బిఆర్ఎస్ జెండా ఎగురేస్తాం

- మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ఇంచార్జ్ దయ్యాల గణేష్





లింగాలఘణపూర్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : వడిచర్ల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెరుకు కార్తీక్ గెలుపు కొరకు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ఇంచార్జ్ దయ్యాల గణేష్ గ్రామంలో ప్రతి గడప గడప తిరుగుతూ ప్రచారం చేస్తూ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరుకుంటూ అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఆ గ్రామ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయాలని కోరుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి సహకరించాలి

## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నడికుడ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి వరికోలు పులిగిల్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి మరియు వార్డ్ మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారంని నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలే మా పాలకులని, ప్రజల మేరకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. పార్టీలకు అధికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చెంచారపు యాదవ రెడ్డి పార్థివా దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



జనగామ టౌన్ డిసెంబర్ 5మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు చెంచారపు యాదవ రెడ్డి మరణించగా వారి పార్థివా దేహనికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యాదవ రెడ్డి లాంటి మంచి మిత్రున్ని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాదవ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు



ఎనుమాముల, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్ సూర్య, గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ నాగలక్ష్మి దంపతుల కుమారుడు రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం శాలువతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, రామకృష్ణ, సాయి. ఇనుముల ప్రమోద్, వంగ పవన్, తోట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఆత్మీయ సమావేశం

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగ రామకృష్ణ నీ అధిక మెజారిటీతో గెలిపించండి

## - మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపురం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాలఘణపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముస్లిం మైనారిటీ సోదరులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగ రామకృష్ణ అభ్యర్థిత్వానికి మద్దతుగా వారికి కేటాయించిన రిమోట్ గుర్తు కి ఓటు వేసి ఆశీర్వదించండి అని కోరారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు, ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరికలు

## - జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 05 మేజర్ న్యూస్): బిజెపితోనే పరి పాలనా సాధ్యం పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ నర్మెట డిసెంబర్ 5 ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపితోనే దేశంలో పరిపాలన సాధ్యమవుతుందని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుకుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య అన్నారు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆనందాస్ నాగరాజు బిజెపిలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో అనిల్ మండలమాజీ అధ్యక్షులు రంగు మురళి అనిల్ కుమార్ సిద్ధులు ఆంజనేయులు అవినాష్ కృష్ణమూర్తి అశ్విని రాజు జహంగీర్ భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మోషన్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు అవార్డ్స్ అందచేత

## - టాప్ 10 మంది విద్యార్థులకు ఉచిత విద్యకు అవకాశం




హసన్పర్తి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య).నవంబర్ 23న మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు ఈ రోజు మోషన్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో షిల్డ్స్, మెమంటో తో పాటు ఫ్రీ అడ్మిషన్స్ కోసం అగ్రిమెంట్ బాండ్ లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అభినందనలు తెలియ జేశారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ ఐన మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హన్మకొండ లో బ్రాంచ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే అనేక మంది ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించి వరంగల్ నగరంలోనే అత్యుత్తమ కాలేజిగా గుర్తింపు పొందింది అని అన్నారు.ఇక్కడ బ్రాంచ్ లో ఐఐటీ, నీట్ కోచింగ్ లో నిష్ణాతులైన సీనియర్ కోటా అధ్యాపకులు, కోటా మెటీరియల్ అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. మోషన్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫీజులో 40 శాతం రాయతీ ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఈ అవకాశాన్ని ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్స్ మరియు మిగితా వివరాల కోసం 9703000850 /851/852 నెంబర్ లకు గాని, మోషన్ కాలేజీ నయీమ్ నగర్ హన్మకొండ బ్రాంచ్ నందు సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూప్ సురేందర్ సాహి, మిథున్, పాఠక్, కాలేజీ సిబ్బంది రాజు, లక్ష్మణ్, మౌనిక, ఉమ పాల్గొన్నారు.

# సర్పంచ్ రేసులో పోటీ ఉత్కంఠ

**- ఇంటింటా ప్రచారం - వీధులన్నీ సందడి**

**- రచ్చబండలు రాజకీయాల కేంద్రంగా మారిన గ్రామాలు**




భీమదేవరపల్లి, డిసెంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య) :గ్రామపంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచే మండల వ్యాప్తంగా రాజకీయ వేడి పెరుగుతూనే ఉంది. ఇప్పుడు పోలింగ్ రోజు దగ్గరపడుతుండటంతో ఈ వేడి మరింత ఉద్ధృతమైంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రతి ఓటును తమ వైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ముమ్మరంగా నిమగ్నమయ్యారు.

**గ్రామాల్లో అంతా ప్రచార సందడి**

ఉదయం తొందరగానే అభ్యర్థులు, వారి అనుచరులు గ్రామ వీధుల్లోకి రావడంతో పల్లెలు సందడిగా మారుతున్నాయి. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించటం, తమ అభ్యర్థిత్వానికి గల కారణాలు వివరించడం, పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తుచేయడం ఇలా ప్రతి ఇంట్లో ఎన్నికల జోష్ కనిపిస్తోంది. కొన్నిచోట్ల ర్యాలీలు, కొన్ని చోట్ల చిన్న కూటములు, మరోచోట ప్రచార గీతాలు వినిపిస్తూ గ్రామాలు పండగ వాతావరణంలోకి వెళ్లాయి.

**రచ్చబండ రాజకీయాలు తెరమీదకి**

చాయ్ దుకాణాలు, రచ్చబండలు, పాలు తీసుకునే లైన్లు ఎక్కడ చూసినా ప్రధాన చర్చ ఇదే..ఎవరు గెలుస్తారు? ఎవరు మంచి చేస్తారు? పాత అభివృద్ధి పనులు, పరిష్కారం కాని సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ట, వారితో ప్రజల అనుబంధం, ఇవన్నీ ఓటర్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న అంశాలు. ముఖ్యంగా యువతలో ఎన్నికల చైతన్యం కనిపించడం విశేషం. "మన గ్రామానికి నిజమైన నేత ఎవరు?" అన్న ప్రశ్న చర్చలలో ప్రధానంగా వినిపిస్తోంది.

**అభ్యర్థుల్లో వ్యూహాలు, ఓటర్లలో తూకం**

పోటీ కఠినంగా మారడంతో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను మారుస్తున్నారు. చిన్న సమావేశాలు, డోర్ టు డోర్ సందర్శనలు, మద్దతుదారుల బలపరిచే చర్యలు ప్రతి అభ్యర్థి తన వర్గాన్ని గట్టిగా కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మరోవైపు, ప్రజలు కూడా ఒక్కో అభ్యర్థిని గమనిస్తూ, వారి గత సేవలు, స్వభావం, ప్రజా సంబంధాలను తూకం వేస్తున్నారు.

**పోలింగ్ దగ్గరపడుతుండటంతో ఉత్కంఠ**

పోలింగ్ రోజున ఎవరి వర్గం కార్యాచరణ ఎలా ఉంటుందన్న దానిపై అందరి చూపు నిలిచింది. చాలా గ్రామాల్లో ఉత్కంఠభరిత పోటీ నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంకా 5 రోజులు మిగిలుండడంతో ప్రచారం మరింత దూకుడుతో సాగనుందని స్పష్టమైంది.

## మహా అన్న సమర్పణ

**- డాక్టర్ మాచర్ల బిక్షపతి**

**- ఆయుష్మాన్ డైరెక్టర్ జైన రమేష్**



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్): ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ చౌరస్తా యందు ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న జైన రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు అమ్మ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో మహా అన్న సమర్పణ చేసి పుట్టినరోజు జరుపుకున్న జైన రమేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో జైన సంధ్యారాణి డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ జుయిలి, డాక్టర్ అభిలాష్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి బింగి నరసింహులు, గునిగంటి నర్సింగరావు ఎండి అప్రోచ్ ఎండి యాకూబ్ పల్లె హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితికి రెబల్స్ బెడద

**- టికెట్ రాకపోవడంతో పార్టీ ఫిరాయింపులు**

**- కాంగ్రెస్ టీఆర్ఎస్ లో అగ్రనేతల స్వగ్రామంలో గెలిపించుకునేందుకు నేతల పాట్లు**

**- మూడో విడత డప్పు చప్పులతో భారీగా నామినేషన్లు**

నడికుడ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలో మూడో విడత నామినేషన్ల కొనసాగుతుండగా ప్రధాన అధికార ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితికి సర్పంచ్ వార్డు సభ్యుల రెబల్స్ బెడద కనిపిస్తుంది. కొన్ని గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయాలని కొందరు నేతలు పోటీ పడుతున్నారు. సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామాల వారిగా గెలుపు గుర్రాల ఆర్థికంగా డబ్బు లు పెట్టుకునే నేతలను ఎంపిక చేశారు. అయితే ప్రధాన పార్టీలలో ప్పటివరకు క్రియాశీలకంగా పనిచేసిన నేతలు రిజర్వేషన్లు అనుకూలించిన వారు సర్పంచ్ వార్డ్ మెంబర్ గా పోటీ చేయాలని ఆశించగా అభ్యర్థి ఎంపికలో మాత్రం ఇప్పటి వరకు చేసిన సేవలను గుర్తించకుండా ఎవరు డబ్బులు ఎక్కువగా ఖర్చు పెడతారని ఆర్థిక స్తోమత కల నేతలను ఎంపిక చేయడంతో గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సందట్లో సడే మియాలా ఇప్పటివరకు గ్రామం నుండి సంవత్సరాల క్రితం వెళ్లిన వారు వ్యాపారస్తులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు వారి యొక్క కుటుంబ సభ్యులను ఆర్థికంగా స్థిరపడి గ్రామాల్లో రిజర్వేషన్లు తనకు అనుకూలంగా మారగానే గ్రామాలకు చేరుకొని తమకు టికెట్టు ఇచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలను కొందరిని మచ్చిక చేసుకుని బరిలో నిలవాలని పోటీపడుతుండగా ఇప్పటివరకు కాంగ్రెస్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీలలో పనిచేసిన నేతలు కంగు తింటున్నారు. ఏది ఏమైనా మారిన ఎన్నికల నేపథ్యంలో ఆర్థికంగా డబ్బులు ఖర్చు చేసే వారిని ఎంపిక చేస్తుండడం రాజకీయంగా వ్యాపారంగా మారిందని తాము ఇప్పటివరకు పార్టీకి ఎంతో సేవ చేసి ఆర్థికంగా నష్టపోయామని రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్న నేతలు తమను గుర్తించడం లేదని అగ్ర నేతల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. కొందరు నేతలు అయితే తమకు సర్పంచ్ వార్డ్ మెంబర్గా అవకాశం కల్పించకపోతే తాము ఇతర పార్టీలోకి వెళ్లి అక్కడి నుండి నామినేషన్ వేస్తామని మరికొందరు నేతలు మాత్రం ఇండిపెండెంట్ గానైనా బరిలోకి నిలుస్తామని నామినేషన్ వేస్తుండడంతో గ్రామాలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని అగ్ర నేతల గ్రామాలలో ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తన సత్తా చాటాలని అందుకు పావులు కదుపు తుండడంతో గ్రామాలలో విచిత్ర రాజకీయ పరిస్థితులు కనిపిస్తున్నాయి. గెలుపుకు అవ సరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎలాగైనా అయితే ఏకగ్రీవం లేదా భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు పిలుపు నివ్వడం అందుకు సంబంధించి ప్రణాళి కలను రచించడం గమనారం. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో చేస్తున్న వారు సైతం తమ బంధువులను గ్రామాలలో బరిలోకి నిలిపి రాబోవు రోజుల్లో గ్రామాల్లో పట్టు సాధించాలని కొందరు అధికారులు సైతం ప్రయత్నాలు చేయడం గమనారం. ఏదేమైనా గ్రామాలలో రెబల్ అభ్యర్థులు అధికంగా సర్పంచ్ వార్డు సభ్యులుగా నామినేషన్ వేయడం టికెట్ ఆశించి టికెట్ రానివారి సైతం బరిలో నిలుస్తుండడంతో పూర్తిచేసిన అభ్యర్థులను పోటీ నుండి విరమింపు చేసుకో అనే విధంగా చర్యలు చేపట్టడం అగ్రనేతులకు ఇబ్బందులుగా మారినట్లు తెలిసింది. గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యులలో ప్రధాన పోటీ కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్యలో కొనసాగుతుండగా కొన్ని ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థులు సైతం నామినేషన్ వేయడం వారితో పాటు రెబల్ అభ్యర్థులు కూడా అత్యధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడం గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి. సర్పంచ్ వార్డు సభ్య లుగా బరిలోకి ఎవరు ఉంటారు ఎవరు ఉండరని తెలిపాలంటే మరికొన్ని రోజులు వేచి చూడవలసింది.



# ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

**- లింగాలఘణపురం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు**



లింగాలఘణపురం, డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : ఉంగరం గుర్తుకు తమ అముల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని లింగాలఘణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు అన్నారు.శుక్రవారం ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు సహకారం తో ముందుకు సాగుతా నని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు. గ్రామ రహదారులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అండేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల లభి వృద్ధి. మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.